ప్రజాశక్తి

సోమవారం 29 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

రిజిస్ట్రేషన్‌కు జంకు!

- ప్రభుత్వ నూతన నిర్ణయంతో బెంబేలు
- అసలు పత్రాల స్థానంలో జిరాక్సులు అందచేత
- ఎన్నికల కోడ్ ఉన్నా నేటి నుంచి అమలుకు ప్రభుత్వం హుకుం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఆస్తుల క్రయ విక్రయాల్లో ఇద్దరు వ్యక్తులు లేదా సంస్థల మధ్య ఇప్పటి వరకు రాసుకుంటున్న స్టాంపుపేపర్ల స్థానంలో ఇక మీదట వాటి జిరాక్సులను మాత్రమే వినియోగదారులకు ఇచ్చి ఒరిజినల్ డాక్యుమెంట్స్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఉంచాలని చెబుతున్నా వీటిని ఒక ప్రైవేటు సంస్థ అధీనంలో ఉంచుతారని తెలిసింది. ప్రభుత్వం జారీచేసిన ఈ ఉత్తర్వులతో ప్రజల్లో కలకలం బయలుదేరింది. ఫీజుల వసూలు మాత్రం యథాతథంగా కొనసాగిస్తూనే తమ ఆస్తులకు సంబంధించిన వాస్తవ పత్రాల ఇవ్వకుండా జిరాక్సు కాపీలు తీసుకువెళ్లాలన్న నిర్ణయంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

ఇక మీదట వాస్తవ డాక్యుమెంట్స్‌తో కాకుండా జిరాక్సు కాపీలతో ప్రజలు తమ లావాదేవీలు చేసుకోవాలని ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే అసలుకు నకిలీ పత్రాలు అనేక విధాలుగా తయారవుతున్నాయి. ఇప్పుడు ఒరిజినల్‌పత్రాలు తమ వద్దలేకుంటే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఏ మార్గంలో వస్తాయో అంతుబట్టడం లేదు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ప్రక్రియ పూర్తయ్యే వరకు దాదాపు ఆరు వారాల పాటు రిజిస్ట్రేషన్లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు పలువురు వినియోగదారులు చెబుతున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారితే అప్పుడు ఈ విధానం ఆగిపోచ్చునని అందుకోసం అప్పటి వరకు రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా ఒప్పందాలతో కాలయాపన చేసుకుంటే మంచిదనే అభిప్రాయం క్రయ, విక్రయదారుల్లో వ్యక్తం అవుతంది. ఈ డేటా, పత్రాలు అన్నీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి. చివరికి ఆస్తి యజమానుల ఫింగర్ ప్రింట్స్ కూడా వారి దగ్గరే ఉంటాయి. వాటిని ఉపయోగించుకుని రాత్రికి రాత్రి పత్రాలు మార్చేస్తే ప్రభుత్వానికి బాధ్యత ఉండదు. ఎందుకంటే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా మొదట ప్రభుత్వ అధికారి దగ్గరకే వెళ్లాలి. మొత్తం ఓ కుట్ర ప్రకారం ప్రజల ఆస్తులపై హక్కులు లేకుండా చేస్తున్నారన్న అనుమానాలు క్రమంగా

2లో

కార్మికుల హక్కుల రక్షణ దినంగా మేడే : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ కార్మిక పర్వదినం మేడే సందర్భంగా వాడవాడలా అరుణ పతాకాలను ఆవిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం మొట్టమొదటిసారిగా అత్యంత పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలోని చికాగో నగరంలో తిరగబడి తమ హక్కుల సాధనకు ఉద్యమించిందని పేర్కొన్నారు. ఆ సందర్భంగా కార్మికుల రక్తంతో తడిచిన ఎర్రజెండా పోరాటాలకు గుర్తుగా మేడే రోజు ప్రపంచవ్యాప్తంగా జెండా ఆవిష్కరణలు జరుగుతున్నాయని తెలిపారు. నాటి నుండి నేటి వరకు కార్మికవర్గం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకుందని, కానీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఆ చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన సవరణలు చేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికవర్గం తమ హక్కుల రక్షణకు దీక్షా దినంగా మేడేను నిర్వహించాలని పిలుపునిచ్చారు.

సిపిఎం అభ్యర్థి భారీ రోడ్‌షో

- హారతులు, పూలతో స్వాగతం పలికిన మహిళలు, రైతులు
- ప్రదర్శనలతో చైతన్యపరచిన కళాకారులు
- మతోన్మాద బిజెపికి వ్యతిరేకంగా వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని పిలుపు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మతోన్మాద బిజెపికి, దానితో జతకట్టిన, తొత్తుగా వ్యవహరిస్తున్న టిడిపి, జనసేన, వైపిసిలకు వ్యతిరేకంగా వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. సిపిఎం మంగళగిరి నియోజకవర్గానికి ఇండియా వేదిక మద్దతుతో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకరరావు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని కుంచనపల్లిలో సిపిఎం శ్రేణులు, రైతులు, మహిళలు రోడ్ షో నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన

2లో



నేడు పొన్నూరుకు సిఎం జగన్ - 1న చంద్రబాబు గుంటూరు రాక

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం జగన్ సోమవారం పొన్నూరు రానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆయన పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో నిర్వహించే ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లను వైసిపి నాయకులు ఆదివారం పరిశీలించారు. పొన్నూరు, తెనాలి, బాపట్ల నుంచి జనసమీకరణ చేయనున్నారు. పొన్నూరు సభ ఏర్పాట్లును లోక్‌సభ అభ్యర్థి కిలారి

2లో

డబ్బున్న నేతలను దిగుమతి చేస్తున్న టిడిపి

తన అవినీతిని నిరూపించకపోతే పెమ్మసాని ఆస్తి ఇవ్వాలి : కిలారి రోశయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

టిడిపికి లోక్‌సభ అభ్యర్థులు దొరక్క అమెరికా నుంచి డబ్బు సంచులతో పెమ్మసాని చంద్రశేఖర్‌ను దిగుమతి చేసుకున్నారని వైసిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కిలారి రోశయ్య విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను మైనింగ్ ద్వారా రూ.2 వేల కోట్లు సంపాదించానని అంటున్నారని, దమ్ముంటే నిరూపించాలని లేకుంటే పెమ్మసాని చంద్రశేఖర్ అఫిడవిట్‌లో చూపిన రూ.5700 కోట్లు తనకు ఇవ్వాలని సవాలు చేశారు. 2014, 2019లో చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా జయదేవ్‌ను టిడిపి దిగుమతి చేసుకుందని, పదేళ్లలో ఆయన ఒక్కసారి కూడా జిల్లాలో అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. ఆయన గెలిచినా అందుబాటులో లేరన్నారు. ఇప్పుడు చంద్రశేఖర్ గెలిచినా, ఓడినా అమెరికా వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. ప్రజలు తమ ఎంపి కోసం ఆమెరికాకు వెళ్లాలా? అని ప్రశ్నించారు. తాను స్థానికుడినని, తన తండ్రి, బంధువులంతా సేవా కార్యక్రమాల్లో ఉన్నారని చెప్పారు. చంద్రశేఖర్‌కు అంత డబ్బు ఉన్నా గత 20 ఏళ్లలో ఎవరికైనా సాయం చేశారా? అని ప్రశ్నించారు. టిడిపి డబ్బున్న నేతల దిగుమతిని ఆపి స్థానికులకు అవకాశం ఇవ్వాలన్నారు. సిఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు ఇంకా విశ్వాసం ఏర్పడిందని, సంక్షేమ పథకాలు మరో ఐదేళ్లు కొనసాగుతాయని నమ్మకం పెరిగిందని అన్నారు.

ముస్లిమ్ రిజర్వేషన్లపై కూటమి నేతలు స్పష్టతివ్వాలి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ముస్లిమ్ రిజర్వేషన్లపై కూటమిగా పోటీ చేస్తున్న టిడిపి, బిజెపి, జనసేన మూడు పార్టీలు మూడు విధాలుగా కాకుండా ఒకే వేదిక నుండి సంయుక్త ప్రకటన విడుదల చేయాలని ముస్లిమ్ యునైటెడ్ ఫ్రంట్, ముస్లిమ్ జెఎసి అధ్యక్షులు మహమ్మద్ కలీం కోరారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన జారీ చేశ్వారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ముస్లిమ్ రిజర్వేషన్లను రద్దు చేస్తామని బిజెపి జాతీయ నాయకత్వం దేశవ్యాప్తంగా అనేక ఎన్నికల ర్యాలీల్లో బహిరంగంగా ప్రకటనలు చేస్తుంటే, కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న టిడిపి సామాజిక మాధ్యమాల ద్వారా రిజర్వేషన్లపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ముస్లిములను కోరుతోందని పేర్కొన్నారు. ఇంతకీ తప్పుడు సమాచారం చేస్తుంది ఎవరు? కూటమిలోని బిజెపి జాతీయ నాయకులు చేసిన ప్రకటనలు జాతీయ మీడియాతో సహా అనేక దినపత్రికలో రావటం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ, అమిత్ షా ఇతర రాష్ట్రాల్లోనూ, పియూష్ గోయల్ మన రాష్ట్రంలోనే ముస్లిమ్ రిజర్వేషన్లపై బిజెపి వైఖరి బహిరంగంగా ప్రకటిస్తుంటే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముస్లిమ్ రిజర్వేషన్లు కాపాడే బాధ్యత తమదని ప్రకటన చేస్తున్నారని, మరోవైపు బిజెపి జాతీయ నాయకుల ప్రకటనలను మాత్రం ఖండించడం లేదని నిలదీశారు. ఇది ముస్లిములను తప్పుదోవ పట్టించే యత్నమని అభిప్రాయ పడ్డారు. నరేంద్ర మోడీ రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, అమిత్ షా రెండ్రోజుల క్రితం తెలంగాణ సిద్ధిపేట సభలో, పీయుష్ గోయల్ విజయవాడలో మీడియాతో బహిరంగంగా ప్రకటనలు చేస్తే టిడిపి, జనసేన నాయకులు మాత్రం తప్పుడు ప్రకటనలు అంటూ ముస్లిములను మభ్య పెడ్తున్నారని విమర్శించారు. ముస్లిమ్ రిజర్వేషన్లపై అనుకూలామా? వ్యతిరేకమా? అని టిడిపి, జనసేన నాయకులు ప్రకటించకుండా మౌనం వహించడం తగదన్నారు.

రూ.7.18 లక్షల నగదు, మద్యం సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికలు ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఆదివారం తనిఖీలు చేపట్టాయి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.1,377 విలువగల 1.62 లీటర్ల మద్యం, పొన్నూరు నియోజకవర్గ పరిధిలో 6,120 విలువైన 7.2 లీటర్ల మద్యం, రూ.2,70 లక్షల నగదు, తాడికొండ పరిధిలో రూ.1.20 లక్షల నగదు, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రూ.లక్ష నగదు సీజ్ చేశారు. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకూ రూ.2 కోట్ల 53 లక్షల 42 వేల 262 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేశారు. తెనాలి మండలం బుర్రిపాలెం చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బాపట్ల జిల్లా చుండూరు మండలం మోదుకూరుకు చెందిన తంగెళ్ల ప్రసాదరాజు ద్విచక్ర వాహనంలో రూ.లక్ష నగదు గుర్తించారు. వాటికి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేశారు. నందివెలుగు చెక్‌పోస్ట్ వద్ద కారును తనిఖీ చేయగా రూ.1.21 లక్ష పట్టుబడింది. వాహనంలో ఉన్న బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ కేంద్రానికి చెందిన కోగంటి శివజ్యోతి వద్ద నగదుకు సంబంధించి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేశారు.

పలుచోట్ల టిడిపి ప్రచారాలు

ప్రజాశక్తి-బెల్లంకొండ

రాష్ట్ర భవిష్యత్తును తిరిగి గాడిలో పెట్టాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సోదరి శివరంజని అన్నారు. ఆదివారం చంద్రాజుపాలెంలో నిర్వహించిన భారీ ర్యాలీ, ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్క టిడిపి, బిజెపి, జనసేన నాయకులు టిడిపి అధికారంలోకి వస్తే ప్రజ లకు ఏ విధంగా మంచి జరుగుతుందో వివరించి చెప్పాలన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావుకు మద్దతుగా ఆయన భార్య వెంకటకుమారి 13వ వార్డులో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చార్లెస్ కాన్వెంట్ వద్ద మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మహి ళలను మహాశక్తిగా తీర్చిదిద్దే బాధ్యత రానున్న టిడిపి ప్రభుత్వానిదేనని అన్నారు.

ప్రజాశక్తి- కారంపూడి

మాచర్ల నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన కూట మి అభ్యర్థి జూలకంటి బ్రహ్మా నందరెడ్డి భార్య జూలకంటి శోభారాణి కారంపూడిలో ఆది వారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎస్సి కాలనీ, మాచర్ల రోడ్డు, కొదమగుండ్ల రోడ్డులో ప్రచారం నిర్వ హించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి, ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు కె. బాలకృష్ణ, మైనారిటీ నాయకులు తండా మస్తాన్ జానీ, షేక్ మోదీన్ సా, తెలుగు మహిళ అధ్యక్షురాలు కె.నాగలక్ష్మి, ఆర్య వైశ్య సంఘం,జనసేన, బిజెపి నాయకులు పాల్గొ న్నారు.

'ఎక్కడకు వెళ్లినా ప్రజలు సమస్యలు ఏకరువు'

ప్రజాశక్తి-తెనాలి

పట్టణ ప్రాంతంలో గాని గ్రామీణ ప్రాంతంలో కానీ ఎక్కడ పర్యటించినా ప్రజలు సమస్యలను ఏకరువు పెడుతున్నారని జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. పట్టణంలోని 29వ వార్డు సుల్తానాబాద్ లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిశారు. వార్డులో సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల సమ స్యలపైనే దృష్టి సారిస్తామని వారికి భరోసా కల్పించారు. మనోహర్ మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సైతం వైసీపీ ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేశారన్నారు. అం తర్గత రోడ్లు, డ్రైనేజ్ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. పేద వర్గాలకు అండగా ఉండేందుకు, వారి సమస్యలు పరిష్క రించేందుకు త్వరలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు జాకీర్ హుస్సేన్, వీరవల్లి మురళి, హెచ్ గౌరీ శంకర్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే, మనోహర్ భార్య డాక్టర్ మనోహరం రూరల్ గ్రామం కొలకలూరు లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

దుకాణాలను కూలగొట్టించిన వెంకటరెడ్డిని అరెస్ట్ చేయండి

దళిత, బహుజన, ప్రజా సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పేదదళిత మహిళల దుకాణాలను కూలగొట్టించిన. 30వ డివిజన్ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి అరెస్ట్ చేయాలని దళిత, బహుజన ప్రజాసంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఏటి అగ్రహారం 10వ లైన్ లో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లిట రేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ మాట్లాడుతూ రోడ్డు పక్కన బడ్డి కొట్లు పెట్టుకొని జీవనం సాగించే పేద దళిత మహిళల రేకుల షెడ్డు దుకాణాలను 30వ డివిజన్ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి శనివారం అర్ధరాత్రి గూండాలతో కూల గొట్టించాడని తెలిపారు. గత 70 సంవత్స రాలుగా దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తున్న పేద దళిత మహిళల స్థలంపై స్థానిక కార్పొరేటర్ కన్ను వేసి గతంలో కబ్జాకు దిగగా పేద దళిత మహిళలు అడ్డు కొని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా రన్నారు. అయినా ఆ స్థలాన్ని కబ్జా చేయా లనే ప్రయత్నాలు మానుకోకుండా దళిత మహిళలను భయభ్రాంతులకు లోను చేయడానికి వారి రేకుల షెడ్డులపేద దుకా ణాలను కూలగొట్టించాడని వివరించారు. దళిత మహిళలు భయభ్రాంతులను చేయ డమే కాక వారి ఆస్తిని ధ్వంసం చేసిన స్థానిక కార్పొరేటర్ ను తక్షణం పోలీసులు అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పేద దళిత మహిళలను భయభ్రాంతులను చేస్తున్న కార్పొరేటర్ ను ఎన్నికల దష్ట్యా జిల్లా బహిష్కరణ విధించాలని జిల్లా కలె క్టర్ ను కోరారు. రాష్ట్రంలో దళితులపై వైసిపి నాయకుల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి వి.ముత్తయ్య, విసికె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, భారత్ బచావో జిల్లా నాయకులు మేము సమత బాధిత పేద దళిత మహిళలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

పెరుగుతున్న రోగుల రద్దీని దష్టి లో పెట్టుకుని ప్రభుత్వ ఆసుపత్రి లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి లో ఆకస్మికంగా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై సేఫ్టీ అధికారి ద్వారా మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు.ప్రతిరోజూ ఆసుపత్రి కి ఇన్ పేషంట్లు మూడు వేల నుంచి నాలుగు వేలమంది, అవుట్ పేషంట్ లు, వారి సహాయకులు పది వేల మందికి పైగా వస్తున్నారని వారి భద్రతా కోసం ఆసుపత్రి సిబ్బందికి అవగాహనా కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా చెత్తతో కృత్రిమంగా మంటలు పెట్టి వాటిని ఆర్పడానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలో సిబ్బందికి శిక్షణ , ఆసుపత్రిలో పని చేసే సెక్యూరిటీ సిబ్బంది, నర్సింగ్ సిబ్బం దికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు సంభ వించే అవకాశం ఉన్నందున ముందస్తుగా ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక శిక్షణ సిబ్బందికి ఇస్తున్నామని, ఒక ప్రత్యేక కమిటీ, అధికారుల తో 24 గంటలు పర్య వేక్షణ జరిగే విధంగా చేస్తున్నామని వివరించారు.

ఏదైనా అవసరం వస్తే సంప్రదించేందుకు ఎలక్ట్రీషియన్ 9989 742529, ఆర్ఎంఒ 9959333472, డి సి ఎస్ ఆర్ ఎం ఓ 9866909973, సి ఎస్ ఆర్ ఎం ఓ 9849903088, ఫైర్

స్టేషన్ 0863.2234099, సూపరిం టెండెంట్ 9849903089, పోలీసు ఔట్ పోస్ట్ (జిజిహెచ్), ఏపీ యంసిడిసి ఎఈ (ఎలక్ట్రికల్) 9494854161, డిఈఈ 8978680811, జిల్లా ఫైర్ ఆఫీసర్ 9440810051 నంబర్లలో సంప్రదిం చాలని సూచించారు.

సిపిఎం అభ్యర్థి భారీ రోడ్‌షో

(మొదటి పేజీ తరువాయి)

రహదారుల వెంట విప్లవ గీతాలు ఆలపిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేసేలా కళారూపాలు ప్రదర్శిస్తూ రోడ్‌షో సాగింది. కార్యక్రమం అభ్యర్థి జొన్నా శివశంకరరావుకు రైతులు, మహిళలు హారతులతో స్వాగతం పలికి పూలమాలలు వేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు వేసిన 'నిత్యావసర ధరలు- ప్రజలపై భారం' లఘు నాటిక ఆకట్టుకుంది. రోడ్ షోలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి జొన్న శివశంకరరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నా రాష్ట్రంలో టిడిపి, జనసేనా, వైసిపిలు ఆ పార్టీతో జతకట్టేందుకు సిద్ధమయ్యాయని విమర్శించారు. రాష్ట్రం విభజన అనంతరం రాజధానికి నిధులిస్తామని, ప్రత్యేక హోదా కల్పిస్తామని చెప్పి, మోసం చేసిన మోడీని వ్యతిరేకించకుండా బిజెపితో జతకట్టిన పొత్తు,తొత్తు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశానికి పెను ప్రమాదంగా మారిన బిజెపిని గద్దె దించేందుకు ఇండియా బ్లాక్, వామపక్ష అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన, స్థానిక సమస్యల పైన పోరాటం చేసిన జొన్నా శివశంకరరావుకు సుత్తి, కొడవలి, నక్షత్రం

గుర్తుపై, గుంటూరు పార్లమెంటు సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు కంకి కొడవలి గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వికృష్ణయ్య, నాయకురాలు వి.శివనాగరాణి, మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి, సిపిఐ నియోజకవర్గ నాయకులు చిన్ని తిరుపతయ్య, నాయకులు జె.జాన్‌బాబు, సిపిఎం, సిపిఐ నాయకులు ఎ.రంగారావు, కె.వెంకటేశ్వరరావు, ఎం.సుహాస్, టి.వెంక టయ్య, పి.కృష్ణ, కె.సాంబశివరావు, కె.ఈశ్వర్‌రెడ్డి, కె.జేమ్స్, ఎ.సాంబయ్య, కె.సురేష్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్‌కు జంకు!

(మొదటి పేజీ తరువాయి)

బలపడుతున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖలో కార్డు ప్రైమ్ 2.0 అనే రిజిస్ట్రేషన్ విధానం అమల్లోకి వచ్చింది. ఆస్తి సొంత దారుడు, కొనుగోలుదారుడు, ఇద్దరు సాక్షుల సంతకాలు ఉండవు. వీరి వేలి ముద్రనే సంతకంగా పరిగణిస్తున్నారు. కొత్త విధానంలో దరఖాస్తుదారులే స్వయంగా డాక్యుమెంట్లు రూపొందించు కోవాలి. లేదా నెట్‌సెంటర్ నిర్వాహకులను ఆశ్రయించాలి. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి దర ఖాస్తు చేసుకోవడానికి లాగిన్ కావాలి. అందులో ఏ రకమైన డీడ్ రాయిం చుకోవాల్సి ఉంటుందో దానికి సంబం ధించిన ఫార్మేట్‌ను ఎంపిక చేసుకుని, ఆ వివరాలు నమోదు చేసి, దానిని సబ్‌రిజిస్ట్రార్‌కు లింక్ రూపంలో పం పించాలి. దానిని సబ్‌రిజిస్ట్రార్ పరి శీలించిన తర్వాత అందులో ఏవైనా తప్పు లను సవరించాల్సి ఉంటే తిరిగి దర ఖాస్తుదారుడికి సబ్‌రిజిస్ట్రార్ మెయిల్ ద్వారా లింక్ పంపుతారు. వాటిని కూడా సరిచేసి లింక్ ద్వారానే మరలా సబ్ రిజిస్ట్రార్‌కు పంపితే, దానిని ఆయన ఓకే చేసిన తర్వాతే కొనుగోలుదారుడు, అమ్మ కందారుడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి వేలిముద్ర వేయాల్సి వుంటుంది. ఇంత చేసిన తర్వాత కూడా అసలైన పత్రా లివ్వరు. అవి ప్రభుత్వం దగ్గరే అంటే.. ఈ కార్డు ప్రైమ్ 2.0 అనే రిజిస్ట్రేషన్ విధానం గుప్పిట్లో పెట్టుకున్న క్రిటికల్ కేర్ అనే ప్రైవేటు కంపెనీ వద్ద ఉంటాయి. ఈ రిజిస్ట్రేషన్ సంగతి సరే.. అసలైన పత్రాలు ఎందుకు ఇవ్వరు.. జిరాక్సులే ఎందుకు ఇస్తారన్నది మాత్రం ఎవరూ చెప్పడం లేదు. తీవ్ర గందరగోళం నేపథ్యంలో కొద్ది రోజులపాటు రిజిస్ట్రేషన్లకు దూరంగా ఉండటమేమేలని ప్రజలు అభిప్రాయపడు తున్నారు.

నేడు పొన్నూరుకు సిఎం జగన్ - 1న చంద్రబాబు గుంటూరు రాక

(మొదటి పేజీ తరువాయి)

రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలసిల రఘురాం, పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీ పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు ఎన్నికల ప్రచారం నిమిత్తం మే ఒకటిన టిడిపి అధినేత చంద్రబాబు గుంటూరు రానున్నారు. పర్యటన ఏర్పాట్లపై టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం సమీక్షించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఒకటిన సాయంత్రం 6 గంటలకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలలో చంద్రబాబు ఎన్నికల ప్రచారం ఉంటుంది.

అభివృద్ధి ప్రస్తావన లేని మేనిఫెస్టో

వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రజల సొమ్ముతో ఓట్లు దండుకునే పథకాల కొనసాగింపుకు ప్రాధాన్యత ఇచ్చారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి విమర్శించారు. ఈనెల 28 వ తేది ఆదివారం గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తో పాటు లోక్ సత్తా జిల్లా కార్యదర్శి డా"యన్ .అరవింద్, అఖిలభారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ.నారాయణరెడ్డి పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో సంపూర్ణ మధ్య నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామని ఆచరణలో మద్యం అమ్మకాలను రూ. 1.5 లక్షల కోట్లకు చేర్చారన్నారు. ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోలో మద్య నిషేధం ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. ప్రాధాన్యత రంగాలను విస్మరించారని, ఉద్యోగ అవకాశాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

పొగాకు కూలీలను కలిసిన ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

అయిదేళ్లుగా వారిని అన్ని విధాలుగా మోసం చేసిన జగన్‌రెడ్డిని, అతడి ప్రభుత్వాన్ని సాగనంపే బాధ్యత గ్రామీణ మహిళలదేనని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక గణపవరం పసుమర్రు గ్రామాలలో మండలనేని సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం పొగాకు ట్రేడింగ్ పాయింట్లను సందర్శించి పొగాకు కూలీలతో పుల్లారావు మాట్లాడారు. ఐదేళ్లలో ప్రజల కష్టార్జితాన్ని జలగలా పీల్చేసిన జగన్ మళ్లీ వస్తే జరిగే అనర్థాలు ఎవరి ఊహకు కూడా అందవని అన్నారు. కంపెనీలలో పనిచేస్తున్న మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

'టిడిపి మేనిఫెస్టో భేష్'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే మేనిఫెస్టో కి ప్రజాదరణ ఎక్కువగా ఉందని టిడిపి నాయకులు తెలిపారు. టిడిపి పశ్చిమ అభ్యర్థి గల్లా మాధవి విజయాన్ని కోరుతూ ఆదివారం సాయంత్రం నల్లచెరువు లో మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణ ప్రచారం నిర్వహించారు. గుంటూరు లోక్ సభ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు. కన్నా మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైసిపి మేనిఫెస్టోలో కొత్తదనం ఏమీ లేదని అన్నారు.

నేడు కాపుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నేడు మాచర్ల నియోజకవర్గ కాపుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో సోమవారంఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ కాపు జేఏసీ గౌరవాధ్యక్షులు పసుపులేటి బ్రహ్మనాయుడు తెలిపారు. కాపుల కార్యచరణ, భవిష్యత్తు ప్రణాళికపై సమీక్షించనున్నట్లు చెప్పారు.



జనసేన సత్తెనపల్లి మండల అధ్యక్షులు రామసైదులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జనసేన పార్టీ సత్తెనపల్లి మండల అధ్యక్షులుగా మారిశెట్టి రామసైదులు నియమితులయ్యారు. మండలం లోని రెంటపాళ్లకు చెందిన రామ్ సైదులుకు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంటేశ్వరావు శనివారం రాత్రి నియామకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామ సైదులు మాట్లాడుతూ జనసేన పార్టీ అభివృద్ధికి కషి చేస్తానని చెప్పారు.

సిఎం జగన్ హెలిప్యాడ్ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు లోని రేపల్లె బస్టాండ్ సెంటర్లో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే బహిరంగ సభకు సిఎం జగన్ రానున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హెలికాప్టర్‌లో రానున్న నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం పొన్నూరు వైసిపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పరిశీలించారు.

బహిరంగ సభ ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఇప్పటికే హెలిప్యాడ్ ప్రదేశంతోపాటు, రేపల్లె బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసే బహిరంగసభ సభా స్థలాన్ని డాగ్ స్క్వాడ్,నిపుణులు తనిఖీలు ప్రారం భించారు. బహిరంగ సభ జరిగే ప్రాంతంలోని వాణిజ్య, వ్యాపార సంస్థలను మూసివేయాలని తెలియజేశారు. హెలి ప్యాడ్ వద్ద గుంటూరు జిల్లా వైసిపి పార్లమెంట్ అభ్యర్థి రోశయ్య, తో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు, స్థానిక,

జిల్లా వైసీపీ నాయకులు, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యులు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, నన్నపనేని అంకినీడు చౌదరి, షేక్ నాజర్, రుద్రపాటి ఆదిశేషు,, జడ్పిటిసి కర్లపూడి రమేష్, మస్తాన్ షరీఫ్ పాల్గొన్నారు.

డాక్టర్ ఆళ్ల శ్రీవాణి అప్లికేషన్‌కు అవార్డు

తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం అభినందన

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఈ నెల 26వ తేదీ శుక్రవారం ప్రపంచ పేటెంట్స్ దినోత్సవం సందర్భంగా పూణేలోని ఎంఐటి యూనివర్సిటీ, ఉయ్ గ్రో రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ రీసెర్చ్ పేటెంట్ క్లాన్ కేవ్ లో ఇన్వెంటడ్ కీ నోట్ స్పీకర్‌గా పెదనందిపాడు పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య భార్య, నంబూరు వివిఐటి కళాశాల ఫిజిక్స్ డిపార్ట్మెంట్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆళ్ల శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అందించిన ఎమర్జింగ్ ఎలక్ట్రాన్ నానోస్కోప్ అప్లికేషన్ కు రీసెర్చ్ ఎక్సెలెన్స్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో డాక్టర్ ఆళ్ల శ్రీవాణి కు అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో ట్రస్టు కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జంపని రామారావు, కో కన్వీనర్ కొత్త వెంకటశివరావు, సభ్యులు చుక్క యానాదులు, పి.భువనేశ్వరి, ముద్దన వెంకటేశ్వర్లు ఉన్నారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు.

వైసిపి పచారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జగన్ చెప్పింది చేస్తారని, మేనిఫెస్టోలోని అన్నింటిని కచ్చితంగా అమలు చేస్తామని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ అన్నారు. స్థానిక బ్యాంకు కాలనీలోని వైసిపి కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు హయాంలో ఆరు వందల హామీలు ఇచ్చి ఆరింటిని మాత్రమే అమలు చేశారని విమర్శించారు. నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ విద్య,ఉపాధి,ఆరోగ్యం అనేవి ఈ ప్రభుత్వంలో కచ్చితంగా అమలు అవు తున్నాయన్నారు. చిలకలూరిపేటలో తనను, ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ రఫాని, జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత జాన్ సైదా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కారంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలో ఆదివారం బూత్ నెంబర్ 279 లో వైసిపి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో మైనారిటీ నాయకులు షేక్. అక్బర్ జానీ భాషా, జడ్పీటీసీ షఫీ, సర్పంచ్ రామావత్. ప్రమీలబాయి తేజానాయక్ పాల్గొన్నారు. మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిని పిన్నెలి రామకృష్ణారెడ్డిని ఈ ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నాగుల్ మీరా, కన్నామ దాసు సేవా సంఘం అధ్యక్షులు ఎం.శేషయ్య, పంచాయతి వార్డు సభ్యులు కె.రాంబాబు, సాజన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

రానున ఎన్నికల్లో వైయస్ఆర్సీపీని గెలిపించాలని కోరుతూ ఆదివారం మంగళగిరి పట్టణంలోని మూడో వార్డులో వైఎస్ఆర్సిపి మంగళగిరి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మురుగుడు లావణ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి , మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్ఆర్సిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, మల్లవరపు సుధారాణి, పి రత్నమారి, మురుగుడు సత్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శివకుమార్

బ్రాహ్మణ సంఘీయులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చి అన్ని సామాజిక వర్గాలకు అండగా నిలిచింది వైసీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన స్థానిక కొత్తపేటలోని దేవి ప్రియ ఫంక్షన్ హాల్ లో బ్రాహ్మణ సంఘీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు మొదలు, వివిధ వర్గాలకు అందించిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బ్రాహ్మణ సామాజిక వర్గానికి వైసిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించారు. భవిష్యత్తులోనూ ఆ సామాజిక వర్గానికి అండగా నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో డివియల్ సోమయ్య శాస్త్రి, ఎస్ బి శివ పాల్గొన్నారు.

30న ముప్పాళ్ళలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ శాఖ ప్రారంభం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్లలో మంగళవారం నరసరావుపేట రీజియన్ పరిధిలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ 70వ శాఖను ప్రారంభిస్తున్నట్లు అధి కారులు తెలిపారు. ప్రారంభోత్సవానికి చైర్మన్ కె.ప్రమోద్ కుమార్‌రెడ్డి, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొంటారని తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో స్వతంత్ర అభ్యర్థి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న రొంపిచర్ల మండలం గోగులపాడుకి చెందిన దండా వీరాంజనేయులు ఆదివారం నరసరావుపేట పట్టణంలోని ఎన్.జి.ఓ కాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ మొక్కను అందించి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించాలని కోరారు. తాను ప్రచురించిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.

వైసిపి ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దయరాజుకు సన్మానం

ప్రజాశక్తి-తాడేపల్లి

వైసిపి గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన కూరగంటి ఉదయరాజును పట్టణంలోని క్రిస్టియన్‌పేట వైసిపి కార్యాలయంలో ఆదివారం సన్మానించారు. వైసిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, గుంటూరు జిల్లా జెసిఎస్ అధ్యక్షులు ఈదులమూడి డేవిడ్‌రాజు, మంగళగిరి నియోజకవర్గ జేసిఎస్ అధ్యక్షులు మున్నంగి వివేకానందరెడ్డి ఆయనకు శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో మేక వెంకటరామిరెడ్డి, ముదిగొండ ప్రకాష్., బాలసాని అనిల్, బత్తుల దాస్, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - వినుకొండ

పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పిఎఆర్‌డి .ఆధ్వర్యంలో డాక్టర్ లక్ష్మయ్య స్టడీ సర్కిల్ ఉచిత వేసవి శిక్షణ తరగతులను మే 3వ తేదీ నుండి శ్రీ భ్రమరా టౌన్ షిప్ జెన్ సిటిలోని డాక్టర్ లక్ష్మయ్య స్టడీ సర్కిల్‌లో ప్రారంభించనున్నారు. ముందుగా 85002180 36 నంబర్‌కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యా ర్థులకు మాత్రమే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు డాక్టర్ పి.వి. లక్ష్మయ్య ఆదివారం తెలిపారు. విద్యార్థులు అత్యంత కఠినంగా, కష్టంగా భావించే ఫిజిక్స్ ను వారం రోజుల్లో అనేక ప్రాజెక్టుల ద్వారా సులభతరంగా, వినూత్న పద్ధతిలో బోధన కార్యక్రమాలను చేపట్టా మన్నారు. అదేవిధంగా అత్యంత సులభంగా విద్యార్థులు సమగ్రంగా అర్థం చేసుకునే విధంగా సాంకేతిక పరిజ్ఞానంతో విశ్లేషణాత్మక బోధన చేస్తామన్నారు. ఆహ్లాదకం ైమైన వాతావరణంలో ఒత్తిడి లేని విధంగా ఇష్టపడి చదివే టట్లు విద్యాబోధన కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం పై స్టడీ సర్కిల్ ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

మాట్లాడుతున్న పిన్నమనేని మురళీకృష్ణ

వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం బైపాస్‌రోడ్డులోని అమరావతి ఐకాన్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రారంభమైంది. మే 7వ తేదీ వరకు పది రోజుల పాటు ఈ శిక్షణా శిబిరం జరుగుతుందని రాష్ట్ర బాలోత్సవాల కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ చెప్పారు. ఆదివారం చిత్రలేఖనానికి సంబంధించి ప్రముఖ చిత్రకారులు ఎ.సునీల్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. జూనియర్స్, సీనియర్స్‌గా రెండు విభాగాలుగా విభజించి శిక్షణ ఇచ్చారు. నిత్య జీవితంలో సైన్స్, హ్యాండ్ రైటింగ్, బెస్ట్ ఫ్రం వేస్ట్, కథలు రాయించడం, కథలు చెప్పడం, మ్యాజిక్ నేర్పడం, సులభంగా ఇంగ్లీషు నేర్చుకోవడం, ఇంగ్లీషు, లెక్కలు ఫండమెం టల్స్, డ్యాన్స్, పాటలు తదితర వాటిల్లో ఈ శిక్షణ ఉంటుందని చెప్పారు. పిల్లలను వారి ఆలోచనలకు అనుగుణంగా ఎదగనివ్వాలని కోరారు. అందుకు సరైన వేదికలు కావాలని, ఎంటిఎంసి బాలోత్సవం అందుకు వేదిక అయ్యిందని తెలిపారు. పెద్దలు ప్రోత్సహించి ఈ శిక్షణా శిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు. పిల్లల కోరికలకు రెక్కలు వస్తే బోలెడన్ని కథలు, కవితలు, బొమ్మలు వారి బుల్లి చేతుల నుంచి జాలు వారుతాయని చెప్పారు. పిల్లల్లో దాగి ఉన్న సృతనాత్మకతను వెలికతీయడానికి ఇటువంటి శిక్షణా తరగతులు తోడ్పడతాయని చెప్పారు. ముందుగా వక్తలను ఎంటిఎంసి బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఐకాన్ అభివృద్ధి కమిటీ సభ్యులు యడ్ల బాలకృష్ణ, ఆర్గనైజర్లు రమ్య, కల్యాణి, బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రానికి విశేష స్పందన

పిఎస్‌వికె ఆధ్వర్యంలో 13వ రోజు చలివేంద్రాన్ని ప్రారంభించిన పి.సూర్యప్రకాశరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం 13వ రోజు కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఎస్ పి వి కె కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని దాతలు వంశి స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ షకీలా శ్రీధర్ రెడ్డి.అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అనంత వెంకట్ నారాయణ, ప్రజాసంఘాల నాయకులు ఇంజం లింగయ్య గుంటుపల్లి రజని, కె సుధారాణి,ఇంజం అరుణ, తోరటి రాము,పొట్టి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో పట్టు సాధించేదెవరు?

- టిడిపి నుంచి మరోసారి పత్తిపాటి
- వైసిపి అభ్యర్థిగా కావటిమనోహర్
- ఇండియా వేదిక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాధాకృష్ణ

టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు

వైసిపి అభ్యర్థిగా కావటి మనోహరనాయుడు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రాధాకృష్ణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిలకలూరిపేట నియోజకవర్గంలో టిడిపి, వైసిపి మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. టిడిపి నుంచి మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, వైసిపి నుంచి గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు పోటీ పడుతున్నారు. టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు 2009, 2014లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో రాష్ట్ర మంత్రి అయ్యారు. ఐదేళ్లపాటు మంత్రిగా కొనసాగారు. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి వ్యతిరేక పవనాలు చిలకలూరిపేటను కూడా తాకడంతో అప్పటి వైసిపి అభ్యర్థి విడదల రజనీ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో పత్తిపాటి పుల్లారావు మరో సారి పోటీ చేస్తున్నారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే విడదల రజనిని ఆ పార్టీ గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేయిస్తుంది. రజని స్థానంలో తొలుత చిలకలూరిపేటలో మల్లెల రాజేష్ నాయుడ్ని పార్టీ సమన్వయకర్తగా నియమించారు. మూడు నెలలు పూర్తికాకుండానే ఆయన్ను మార్చి గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడ్ని చిలకలూరిపేట సమన్వయకర్తగా నియమించారు. చివరికి వైసిపి అభ్యర్థుల జాబితాలో మనోహర్ నాయుడికే పార్టీ టిక్కెట్ దక్కింది.

కావటి తొలిసారిగా శాసనసభకు పోటీ చేస్తున్నారు. పుల్లారావు స్థానికుడిగా ప్రజాదరణ పొందుతుండగా కావటి స్థానికేతరుడుగా ప్రచారంలో ఉన్నారు. గెలుపు కోసం కావటి తన శక్తి యుక్తులన్నీ ఉపయోగిస్తున్నారు. చిలకలూరిపేటలోనే ఒక ఇల్లు తీసుకుని ఇంటింటి ప్రచారంలో నిమగ్నం అయ్యారు. పుల్లారావు ఏడాది నుంచే ప్రజల్లోకి వెళ్లి ప్రచారంలో ముందజలో ఉన్నారు.ఇండియా వేదిక నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం.రాధాకృష్ణ బరిలో ఉన్నారు. 1952లో ఈ నియోజకవర్గం ఏర్పడినా 1955,1962లో ఫిరంగిపురం కేంద్రంగా ఏర్పడిన నియోజకవర్గంలో ఈ ప్రాంతం ఉండేది. 1952లో సిపిఐ అభ్యర్థి కె.రంగారావు కాంగ్రెస్ అభ్యర్థి బి.నాగేశ్వరరావుపై గెలిచారు. 1955లో ఫిరంగిపురం కేంద్రంగా ఉన్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కాసు బ్రహ్మానందరెడ్డి సిపిఐ అభ్యర్థి వై.రామిరెడ్డి పై గెలుపొందారు. 1962లో కాసు బ్రహ్మానందరెడ్డి స్వతంత్ర అభ్యర్థి జె.చంద్రమౌళిపై గెలిచారు. తిరిగి 1967లో చిలకలూరిపేట కేంద్రంగా నియోజకవర్గం కొనసాగింది. 1967లో సతంత్ర అభ్యర్థి కందిమళ్ల బుచ్చయ్య, కాంగ్రెస్ అభ్యర్థి నూతి వెంకటేశ్వర్లుపై గెలుపొందారు. 1972లో కాంగ్రెస్ అభ్యర్థి బి.సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థి కందిమళ్ల బుచ్చయ్యపై విజయం సాధించారు. 1978లోకాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య జనతా పార్టీ అభ్యర్థి బి.సుబ్బారెడ్డిపై గెలిచారు. 1983లో టిడిపి అభ్యర్థి కాజా కృష్ణమూర్తి కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్యపై గెలిచారు. 1985లో కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య టిడిపి అభ్యర్థి మానం వెంకటేశ్వర్లుపై విజయం సాధించారు. 1989లో టిడిపి అభ్యర్థి కందిమళ్ల జయమ్మ కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్యపై గెలుపొందారు. 1994లో కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్య టిడిపి అభ్యర్థి ఎం.వి.నరసింహారావుపై గెలిచారు. 1999లో టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు కాంగ్రెస్ అభ్యర్థి సోమేపల్లి సాంబయ్యపై విజయం సాధించారు. 2004లో సోమేపల్లి సాంబయ్య అల్లుడు మర్రి రాజశేఖర్ ఇండిపెండెంట్‌గా పోటీ టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావుపై గెలుపొందారు. 2009లో టిడిపి అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు కాంగ్రెస్ అభ్యర్థి రాజశేఖర్‌పై గెలిచారు. 2014లో తిరిగి పత్తిపాటి పుల్లారావు, మర్రి రాజశేఖర్‌పై గెలుపొందారు.

2019లో వైసిపి నుంచి విడదల రజని గెలుపొందారు. 2009 వరకూ గుంటూరు లోక్‌సభపరిధిలో ఉన్న చిలకలూరిపేట నియోజకవర్గం పునర్విభజన తరువాత నర్సరావుపేటలోక్‌సభ పరిధిలోకి మారింది. నాదెండ్ల మండలం తూబాడు గ్రామానికిచెందిన కాసు బ్రహ్మానందరెడ్డి ఫిరంగిపురం నియోజకవర్గం నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆయన ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర గవర్నర్‌గా ఏఐసిసి అధ్యక్షులుగా పనిచేశారు. 1962 నుంచి 2014 వరకూ చిలకలూరిపేట నుంచి గెలుపొందినవారు ఎవ్వరూ మంత్రి పదవి చేయలేదు. 2014లో పత్తిపాటి పుల్లారావు మంత్రి పదవి చేపట్టారు. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న సోమేపల్లి సాంబయ్యకు ఈ నియోజకవర్గంలో గట్టి పట్టు ఉండేది. ఆ తరువాత ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ ఆయన రాజకీయ వారసుడిగా కొనసాగుతున్నారు. వరసుగా రెండు సార్లు పరాజయం పాలు కావడంతో వైసిపి 2019లో ఆయనకు టిక్కెట్ ఇవ్వలేదు. ఆయన స్థానంలో అపట్లో విడదల రజనికి అవకాశం ఇవ్వగా ఆమె పత్తిపాటిపుల్లారావుపై విజయం సాధించింది. రజనిని గెలిపిస్తే మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి చేస్తానని సిఎం జగన్ ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీ పూర్తిగా నెరవేరలేదు.నాలుగేళ్ల తరువాత ఎమ్మెల్సీ ఇచ్చినా రజనికి మంత్రిగా అవకాశం ఇచ్చి రాజశేఖర్‌కు మొండి చేయిచూపారు. నియోజకవర్గంపై 20 ఏళ్లుగా పట్టు సాధించిన పత్తిపాటి పుల్లారావు గెలుపుకోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కొత్త అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు కూడా ఎట్లాడైనా గెలవాలన్న లక్ష్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

నాడు తండ్రులు... నేడు తనయులు పోటాపోటీ

ఎన్నికల సంగ్రామంలో వైవిధ్యం - తెనాలి నియోజకవర్గంలో అరుదైన ఘట్టం

ప్రజాశకి-తెనాలి

రాజకీయ ఉద్దండులకు నిలయం తెనాలి. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన వారిలో ఇరువురు రాష్ట్ర ముఖ్యమంత్రులుగా పనిచేసిన చరిత్ర ఉంది. ఎంతో చైతన్యవంతమైన ప్రాంతం కూడా అందుకే సార్వత్రిక ఎన్నికలంటే అందరి చూపు తెనాలి వైపే ఉంటుంది. ఇక్కడ ఓ ఆనవాయితీ కూడా కొనసాగుతోంది. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారం చేపడుతుందన్న నానుడి ఉంది. ఇలాంటి ప్రత్యేకతలకు వేదికైన తెనాలి నియోజకవర్గంలో మరో అరుదైన ఘటన ఆవిష్కృతం కానుంది. అదే మంటే నియోజకవర్గంలో గతంలో తండ్రులు ఎన్నికల్లో తలపడితే నేడు తనయులు ఎన్నికల్లో ప్రత్యర్థులయ్యారు. నియోజకవర్గం ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకూ శాసనసభ్యులుగా ఎన్నికైన వారి వివరాలు, తండ్రులు, తనయుల పోటీ ప్రత్యేకత వివరాలిలా ఉన్నాయి.

తెనాలి నియోజకవర్గం 1951లో ఆవిర్భవించింది. ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన వారిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు కూడా ఉన్నారు. నాదెండ్ల భాస్కరరావు 31 రోజులు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అలాగే కొణిజేటి రోశయ్య కూడా వైఎస్ మరణానంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇక నియోజకవర్గంలో పోటీ చేసిన వారి వివరాలు పరిశీలిస్తే 1952, 1955, 1962లో వరుసగా ఆలపాటి వెంకట్రామయ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే 1967 ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఎస్.చింతమనేనిపై దొడ్డపనేని ఇందిర కాంగ్రెస్ నుంచి గెలిచారు. 1972లో ఆలపాటి వెంకట్రామయ్యపై కాంగ్రెస్ నుంచి, 1978లో జనతా పార్టీ నుంచి దొడ్డపనేని ఇందిర శాసనసభకు ప్రాతనిధ్యం వహించారు. 1983, 1985లో వరుసగా రెండు సార్లు దొడ్డపనేని ఇందిరపై అన్నాబత్తుని సత్యనారాయణ టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా కూడా పనిచేశారు. 1989లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన నాదెండ్ల భాస్కరరావు చేతిలో అన్నాబత్తుని సత్యనారాయణ ఓటమి చెందారు. తిరిగి 1994లో టిడిపి నుంచి పోటీ చేసిన డాక్టర్ రావి రవీంధ్రనాథ్ చేతిలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన నాదెండ్ల భాస్కరరావు ఓటమి చెందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీచేసిన డాక్టర్ గోగినేని ఉమ, కాంగ్రెస్ అభ్యర్థి కొణిజేటి రోశయ్యపై విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసిన నాదెండ్ల మనోహర్ చేతిలో టిడిపి నుంచి పోటీచేసిన డాక్టర్ గోగినేని ఉమ ఓటమి చెందారు. 2009లోనూ ఇదే స్థానం నుంచి కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన నాదెండ్ల మనోహర్, టిడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రజారాజ్యం నుంచి కిలారి వెంకటరోశయ్య పోటీచేయగా మనోహర్ స్వల్ప ఆధిక్యంతో గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి నుంచి అన్నాబత్తుని శివకుమార్, టిడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీచేయగా ఆలపాటి గెలుపొందారు. తిరిగి 2019 ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి అన్నాబత్తుని శివకుమార్ వైసిపి నుంచి, టిడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ పోటీచేయగా, త్రిముఖ పోటీలో శివకుమార్ గెలుపొందారు. ప్రస్తుతం జరుగనున్న 2024 ఎన్నికల్లో పోటీకి వైసిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నుంచి నాదెండ్ల మనోహర్, కాంగ్రెస్ నుంచి షేక్ బాషిద్, ఇతర పార్టీల నుంచి కొందరు పోటీ చేస్తున్నారు.

నాదెండ్ల భాస్కరరావు

అన్నాబత్తుని సత్యనారాయణ



నాడు తండ్రులు తలపడితే...నేడు తనయులు

నియోజకవర్గంలో ఒకప్పుడు తండ్రులు తలపడితే, ఇప్పుడు తనయులు తలపడుతున్నారు. ప్రస్తుతం వైసిపి నుంచి పోటీ చేస్తున్న అన్నాబత్తుని శివకుమార్ తండ్రి అన్నాబత్తుని సత్యనారాయణ. ఆయన 1983, 1985లో టిడిపి నుంచి పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ ప్రత్యర్థి దొడ్డపనేని ఇందిరపై గెలుపొందారు. అలాగే ఎన్డీఏ కూటమి నుంచి పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కరరావు. ఆయన కాంగ్రెస్ నుంచి 1989లో పోటీచేయగా, టిడిపి నుంచి అన్నాబత్తుని సత్యనాయణ పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో భాస్కరరావు గెలుపొందగా, అన్నాబత్తుని సత్యనారాయణ ఓటమి చెందారు. 1989లో తండ్రులు తలపడితే, 2024లో తనయులు తలపడటం కాకతాళీయమే అయినా అరుదైన ఘటనగా చెప్పొచ్చు. ఈ పోరాటంలో విజేతలెవరన్నది వేచి చూడాల్సిందే.

నాదెండ్ల మనోహర్

అన్నాబత్తుని శివకుమార్

చేనేత, గీత, వృత్తిదారుల సమస్యలు పరిష్కారం కావాలంటే

కమ్యూనిస్టులను చట్టసభలకు పంపండి

సిపిఎం, సిపిఐ అభ్యర్థుల్ని గెలిపించాలని వాడవాడలా విస్తృత ప్రచారం

దుగ్గిరాలలో ప్రచారంలో జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి దుగ్గిరాల

డబ్బుకు ఆశపడి ఓట్లు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని ఇండియా బ్లాక్ తరఫున మంగళగిరి నియోజకవర్గానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ అన్నారు. మండలంలోని చిలువూరు గ్రామంలో ఆదివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరం నుండి స్థానిక ఎమ్మెల్యే హై లెవెల్ ఛానల్ సమస్యను పరిష్కరించలేక పోయారని గుర్తు చేశారు. రాష్ట్రం ప్రస్తుతం కులాల కుంపటిగా మారి ఉన్నదని కులతత్వ మతతత్వ పార్టీలతో కుమ్మక్కై పోటీ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దళితులపై అత్యా చారాలు పెరిగాయని సమస్యలు వచ్చినప్పుడు అందర్నీ కలుపుకొని పోతూ వాటిని పరిష్కరించుకోవాలి తప్ప కులాల వారిగా విభజించి పబ్బం గడుపుకో కూడదని విమర్శించారు. వాటర్ ట్యాంక్ పునరుద్ధరించి గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను పుదరుద్ధరించాలన్నారు. డప్పు వాయిద్యాలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కే ఉమా మహేశ్వరరావు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ, నాయకులు బైరగాని శ్రీనివాసరావు ఎం శివ సాంబిరెడ్డి బాబు ప్రసాద్ హుస్సేన్ వలి ఎన్ భావన్నారాయణ స్థానిక నాయకులు జెట్టి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత కార్మికుల సమస్యలు, గీత కార్మికుల సమస్యలు, వృత్తిదారుల సమస్యలు పరిష్కారం కావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని 22వ వార్డు, పాత మంగళగిరి ప్రాంతాల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇండియా బ్లాక్ వేదిక తరపున పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరిలో చేనేత కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సమస్యలు పరిష్కారం కావాలంటే మంగళగిరి నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి ధర్నా శివశంకరరావును గెలిపించాలని కోరారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు విఫలమయ్యాయని విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ మాట్లాడుతూ చేనేత రక్షణ కొరకు పని చేస్తామని చెప్పి అధికార, ప్రతిపక్ష పార్టీల మాటలను నమ్మవద్దని అన్నారు. మూడు పర్యాయములు ఇక్కడ నుండి గెలిచిన చేనేత వర్గానికి చెందిన శాసనసభ్యులు చేనేత పరిశ్రమ రక్షణ కొరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. షెడ్డు కార్మికులకు నేతన్న నేస్తం పథకం అమలు చేయాలని అనేక పర్యాయములు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం చేయలేదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగాయ్, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు మున్నంగి చలపతిరావు, జె శివ భవన్నారాయణ, సిపిఎం నాయకులు కే సాయికుమార్, వి ఆంజనేయులు, కే నవిత, కే ఏడుకొండలు, ఎల్ అరుణ, తులసి, ఎం కిరణ్, కే. ఆంజనేయ రెడ్డి, గోలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి జొన్న శివ శంకర్ రావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం రాత్రి పట్నంలోని ఒకటో వార్డులో ఎన్నికల ప్రచారం జరిగింది. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ వివి జవహర్లాల్, పట్టణ కమిటీ సభ్యులు కుప్పం నాగేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు కుప్పం వెంకటేశ్వరరావు, సాదం జగన్నాథం, కుప్పం శ్రీనివాసరావు, బాణాల వెంకట్రావు, అత్తులూరి రామారావు, బాణాల అంజలీదేవి, కుప్పం శివమ్మ, అన్నం రాజ్యలక్ష్మి, కుప్పం సుజాత, సామ్రాజ్యం,అన్నం శ్రీదేవి, చెన్నూరి భువన, వీసం కష్ణవేణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎన్నికల్లో మతతత్వ బిజెపిని, దానికి మద్దతు ఇచ్చే పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి కోరారు. పట్టణంలోని ఒకటో వార్డు, రన్నింగ్ రూమ్‌సెంటర్, లంబాడీపేట తదితర ప్రాంతాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రజల మధ్య చీలికలు తెచ్చి క్రైస్తవుల చర్చిలపై దాడులు చేస్తూ మహిళలను నగ్నంగా ఊరేగించి, మానభంగం చేసి ఆపై హత్యలు చేయడం బిజెపి, సంఘ పరివార్‌కు సర్వసాధరణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ మాత్రం బలం లేని బిజెపికి టిడిపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేయడం దుర్మార్గమన్నారు. ఎన్‌డిఎ కూటమికి వైసిపి కూడా మద్దతు ఇచ్చి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అనేక బిల్లులకు మద్దతు ఇవ్వడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి దాని మిత్రులను ఓడించడం ద్వారానే క్రైస్తవులు, ముస్లిం మైనార్టీలతో పాటు రాజ్యాంగం పరిరక్షించబడుతుందన్నారు. మంగళగిరి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావుకు సుత్తి కొడవలి నక్షత్రం, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌కు కంకి కొడవలి గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.బాబూరావు, ఫిరోజ్, కూచిపూడి శ్రీనివాసరావు, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో హోరెత్తిన ప్రచారం

తాడేపల్లి పట్టణంలోని సీతానగరంలో ఆదివారం సిపిఎం ప్రచార హోరు కొనసాగింది. ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, ఐద్వా రాష్ట్ర నాయకులు డి.శ్రీనివాసకుమారి మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. ప్రలోభాలకు లోనవ్వకుండా ప్రజల కోసం పని చేసే వారిని ఎన్నుకోవాలన్నారు. బిజెపి విభజించు పాలించు రాజకీయాలను తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో కె.మేరి, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, వై.శ్రీనివాసరావు, డి.యోహాన్, ఐ.ఇస్సాక్, కొండ, ఆదిలక్ష్మి, కోటి, కె.వెంకటయ్య పాల్గొన్నారు.

పట్టణంలోని డోలాస్‌నగర్, గాంధీనగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాజకీయ విధానాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, శాస్త్రి, నవనీతమ్మ, సిహెచ్.సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లిలో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

మతసామరస్యాన్ని దెబ్బతీసే బిజెపి దాని పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పిలుపునిచ్చారు. ఆదివారం ఉండవల్లి అంబేద్కర్ నగర్లో పెద్దలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి దాని అనుబంధం సంస్థలైన సంఘ పరివార్ మూకలు మత ఘర్షణలు సష్టిస్తూ నిత్యం మైనార్టీలపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు. మణిపూర్‌లో అధికారంలో ఉన్న బిజెపి చర్చ్‌ల ను ధ్వంసం చేయడం, క్రైస్తవులను వేటాడి చంపడం, మహిళలను బట్టలు లేకుండా నగ్నంగా ఊరేగించడం, వారిపై అత్యాచారాలు చేయడాన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ఇండియా వేదిక పోటీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కంచర్ల శేషయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సీపీఐ, కాంగ్రెస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ ప్రచారం లో దూసుకుపోతున్నారు. కాజా గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఇంటింట ప్రచారం నిర్వహించారు. గుంటూరు ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్ కు కంకి కొడవలి గుర్తు పై, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్న శివశంకర్‌కు సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వెన్ను గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. సుందరయ్య సాగరంలో మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకున్న వారికి, చెరువులో కార్పొరేషన్ లోని చెత్త మొత్తాన్ని తీసుకువచ్చి భూగర్భ జలాలను మురికి కూపంగా మార్చిన వారికి ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భీమిరెడ్డి కోటేశ్వరి, ప్రసాద్ రెడ్డి , సత్యమారెడ్డి, రామిరెడ్డి, అప్పారావు, నరసింహారావు, కోటిరెడ్డి, సుమ, నిర్మల, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో సిపిఎం నాయకుల ప్రచారం

కాజాలో

మంగళగిరిలో

తాడేపల్లి సీతానగర్‌లో

ఉండవల్లిలో

నిర్మాణ కార్మికుల పథకాలకు తూట్లు

ప్రజాశక్తి-తాడేపల్లి :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజీ ఆందోళన వెల్లిబుచ్చారు. ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని కోరుతూ ఆదివారం తాడేపల్లి పట్టణంలోని నులకపేట రామయ్యకాలనీలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఎస్‌కె సిలార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ నిర్మాణ కార్మికులకు ఎంతో కొంత సాయపడుతున్న సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. రాష్ట్రంలోని వైసిపి దానికి వంత పాడటం పట్ల తీవ్రంగా ఖండించారు. సంక్షేమ బోర్డు నిధులను వేరే పథకాలను మళ్లించి నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారని మండిపడ్డారు. సంక్షేమ బోర్డు నిధులను వెనక్కి రప్పించి వాటిని నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలన్నారు. కరోనా సమయంలో కార్మిక వర్గ సంక్షేమాన్ని పాలకవర్గ పార్టీలు పక్కన పెట్టాయన్నారు. లౌకిక ప్రజాతంత్ర శక్తులను నిర్మాణ కార్మికులు మద్దతు ఇచ్చి వారిని గెలిపించాలని కోరారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ కార్మికులకు ఏ ఆపద వచ్చినా సమస్యలున్నా ఈ ప్రాంతంలో వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో వివిధ రకాల ప్రమాదాలు జరిగినప్పుడు నిర్మాణ కార్మికులు కుటుంబాలకు రూ.15 లక్షలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం షేక్ సిలార్ అధ్యక్షులుగా చల్లా దుర్గారావు కార్యదర్శిగా ఎనిమిది మందితో కమిటీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎస్‌కె బాష, శ్రీను, నసీం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై నేతాజీ

రహదారులపై గుంతలు పూడ్చివేత

ప్రజాశక్తి - గురజాల : స్థానిక స్టేట్ బ్యాంక్, దండివాగు బ్రిడ్జి, కోత మిషన్ సెంటర్, శ్రీరాంపురం, రైల్వేగేట్ సెంటర్లలో ప్రధాన రహదార్లపై గుంతలను బాపూజీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పూడ్చివేయించారు. ఇందుకుగాను రూ.10 వేలు వెచ్చించినట్లు సంఘం సభ్యులు తెలిపారు.

'పథకాలు కొనసాగాలంటే వైసిపి గెలవాలి'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలను వైసిపి మేనిఫెస్టోలో జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని, వీటికి ప్రజల నుండి మంచి స్పందన వ్యక్తమైందని వైసిపి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని వెన్నాదేవిలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని మళ్లీ గెలిపించా లన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఆర్.పురుషోత్తమరావు, నాయకులు జి.సుబ్బారావు పాల్గొన్నారు.

'గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : అన్ని రంగాల్లోనూ సత్తెనపల్లి వెనుకబడిందని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ఎన్‌డిఎ కూటమి తరుపున సత్తెనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 4వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో ప్రజలపై భారాలు మోపి వారిని దోచుకుంటున్నారని వైసిపిని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడని అన్నారు. కూటమి అధికారంలోకి రాగానే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు.

అమలు చేయలేని వాగ్దానాలు : శంకరరావు

ప్రజాశక్తి - అచ్చంపేట : అధికారం కోసం అమలు చేయలేని వాగ్దానాలను చేస్తూ సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసిపి పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకర్రావు విమర్శించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2014లో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేదన్నారు. 2019లో నవరత్నాల పేరుతో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేశారని చెప్పారు. తాజాగా రైతులకు, మహిళలకు, కార్మికులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సైతం అర్హత ఆధారంగా సంక్షేమ ఫలాలు అందించేలా మేనిఫెస్టోలో హామీనిచ్చారని చెప్పారు. వైసిపి పథకాలను కాపీ కొట్టి వాటికి సూపర్ సిక్స్ అంటూ చంద్రబాబు చెబుతున్నారని అన్నారు. అనంతరం చెరుకుం పాలెం, చింతపల్లి, పుట్లగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు.

ఉప్పరపాలెంలో 11 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని ఉప్పరపాలెంలో పోలీసులు ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. చిలకలూరిపేట రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి, యడ్లపాడు ఎస్ఐ శామ్యూల్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో 42 మంది సిబ్బంది తనిఖీలు చేపట్టారు. మద్యం అక్రమ నిల్వలు, అనుమానితులు, రికార్డుల్లేని వాహనాల కోసం పరిశీలించారు. రికార్డుల్లేని 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులెవరూ గొడవలకు వెళ్లొద్దని సూచించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాల్లో

అనుచిత పోస్టులు పెట్టిన, వివాదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.

మంచి జరిగితే ఓటు వేయండి..

ప్రజాశక్తి - వినుకొండ : వైసిపి పాలనలో మంచి జరిగి ఉంటే తమను మళ్లీ గెలిపించాలని ఆ పార్టీ వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మ నాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కోరారు. నూజెండ్ల మండలం చింతలచెరువు, మృత్యుంజయపురం, తెల్లపాడు, కంభంపాడు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్ధికి నోచుకోని వినుకొండ ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని విధాలు అభివృద్ధి చెందిందని

అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను తెచ్చి గ్రామ స్వరాజ్యానికి నాంది పలికిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి ప్రజలంతా తోడుగా నిలబడాలని కోరారు.

పలు గ్రామాల్లో మనోహర్ నాయుడు ప్రచారం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని సంఘం గోపాలపురం, భూమి నగర్, చెంగిజ్‌ఖాన్‌పేట, సంతపేట, కోట తదితర గ్రామాల్లో వైసిపి చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు ఎన్నికల ప్రచారం చేశారు. ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి-మాచర్ల

శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చెన్నకేశవస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. 60 అడుగల ఎత్తుతో రాష్ట్రంలోనే రెండవ పెద్దదైన రథంగా పేరొందిన మాచర్ల రథోత్సవం చూడటానికి పలు జిల్లాల నుంచి పెద్దఎత్తున సందర్శకులు తరలివచ్చారు. కుమ్మరులు కుంభం పోయగా సాయంత్రం 5 గంటలకు రథోత్సవం ప్రారంభమైనది. గొలుసుపట్టే ప్రధాన బాధ్యత వడియరాజులులు చేపట్టగా, ముదిరాజులు రథం చఫ్వాలు వేస్తూ రథం గమనం తప్పకుండా నడిచేలా బాధ్యతలు నిర్వహించారు. డీఎస్పీ సారథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వేడుకల్లో వైసిపి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, జూలంకటి బ్రహ్మానందరెడ్డి హాజరవడంతోపాటు పలు సేవా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా పట్టణానికి చెందిన పలు స్వచ్ఛంద సేవా సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. రథోత్సవానికి హాజరైన సందర్శకులకు మజ్జిక, పులిహోర, దద్ధోజనం పంపిణీ, అన్నదానం చేపట్టారు. బ్రహ్మనాయుడు కూలగాయల మార్కెట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నవోదయ సైకిల్ షోరూం కటకం శేషగిరి, పరాశక్తి సిమెంట్ ఏజెన్సీ, భవన నిర్మాణ కార్మిక సంఘం, పండ్ల మార్కెట్ అచ్చాపద్మావతి, బ్రహ్మనాయుడు కూలగాయల మార్కెట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన పులిహోర పంపిణీ చేశారు.

210 ఉచిత వైద్యసేవలు, మందులు

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు అభివృద్ధి కమిటీ, లింగారావుపాలెం విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక పిఆర్ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం బీపీ షుగర్ మెడికల్ క్యాంపు జరిగింది. 210 మందికి పరీక్షలు చేసి రెండు నెలలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపు రూపకర్త, భ్రమరాంబ రామస్వామి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం గోపాలం శివన్నారాయణ తొలిసారిగా శిబిరానికి హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ డాక్టర్ లింగమల్లు మోహన్ భాస్కర్ డాక్టర్లు జూనియర్ డాక్టర్లు గుంటుపల్లి భవ్యతేజ, నేలటూరి రాజశ్రీ తదితరులు పేషెంట్లకు తగిన

సూచనలు అందించారు. యడ్లపాడు అభివృద్ధి కమిటీ సభ్యులు జి.కిరణ్, ఎం.వేణుగోపాల్, కె.రామబ్రహ్మం, పి.శ్రీనివాసరావు, బి.రాజేష్‌కుమార్, ఎ.వంశీ, ఎం.విజయ్ కుమార్, లింగారావుపాలెం విజన్ ఫౌండేషన్ సభ్యులు ఆర్.సుమన్, సిహెచ్ రంగారావు, కె.రామోజీరావు, ఆర్.సురేష్ పాల్గొన్నారు.

ఒకటిన ఇళ్ల వద్దనే సామాజిక పింఛన్లు ఇవ్వాలి : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

సామాజిక పింఛన్లను ఒకటో తేదీన ఇళ్ల వద్దే పంపిణీ చేయాలని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలుగుదేశం, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగశ్రీను రాయల్, బిజెపి నాయకులతో కలిసి స్థానిక 14వ వార్డులో ఆదివారం నిరసన ప్రదర్శన చేశారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ అస్తవ్యవస్త ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని రూ.14 లక్షల కోట్ల అప్పులకుప్ప చేసి, అందినకాడికి దోచుకున్నారని, ఇప్పుడు పింఛన్ల పంపిణీకీ నిధుల్లేక నాటకాలాడుతున్నారని ధ్వజమెత్తారు. పింఛన్లను వాలంటీర్లు ఇవ్వకూడదని ఎన్నికల సంఘం చెప్పిందే గానీ ప్రభుత్వ అధికారులు ఇవ్వకూడదని చెప్పలేదని అన్నారు. పింఛన్లు ఇంటికి ఇవ్వకుండా ఇబ్బంది పెడితే ఓట్లు పడతాయని వైసిపి భావిస్తోందని, ఇళ్ల వద్ద ఇవ్వకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఆంజనేయులు దంపతుల ప్రచారం

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది టిడిపి హయాంలోనేనని జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు అన్నారు. 14వ వార్డులో ఎన్నికల ప్రచారం చేసిన వారు మాట్లాడుతూ 2014-19 కాలంలో రూ.2,600 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే వైసిపి హయాంలో ఒక్క రూపాయి కూడా ప్రస్తుత ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తేలేకపోయారని విమర్శించారు. వరికెపూడిశెల, వాటర్‌గ్రిడ్ బొల్లా నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అభివృద్ధిని వదిలేసి భూకబ్జాలు, ఇసుక, మద్యం, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పడ్డారని ఎద్దేవ చేశారు. ఈ ప్రాంతానికి మేలు చేయాలనే సంకల్పంతో లావు శ్రీకృష్ణదేవరాయలు వైసిపిని వీడి టిడిపి తరుపు పోటీ చేస్తున్నారని, ఆయన్నూ గెలిపించాలని కోరారు. పొరపాటున అనిల్‌కుమార్‌కు ఓటేస్తే ఈ ప్రాంతాన్ని బెట్టింగ్‌లకు అడ్డాగా మార్చేస్తారని అన్నారు.

రూ.2-3 కోట్లతో బీసీ భవన్

తాము అధికారంలోకి రాగానే వినుకొండలో రూ.2-3 కోట్లతో పెద్ద బీసీ భవన్ నిర్మిస్తామన్నారు జీవీ ఆంజనేయులు హామీనిచ్చారు. బీసీలకు వైసిపి రద్దు చేసిన 27 సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తామన్నారు. స్థానిక తిమ్మాయపాలెం రోడ్‌లోని వై కన్వెన్షన్ హాల్‌లో వడ్డెర్ల ఆత్మీయ సమావేశం జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థులకు శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఏటా 100 మంది బీసీల పిల్లలకు ఉపకార వేతనాలు ఇస్తానన్నారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎంపిపి లేదా యార్డు చైర్మన్, లేదా మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా వడియరాజులకు ఆంజనేయులు అవకాశం ఇస్తారని చెప్పారని, ఆ బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన తమ ప్రభుత్వం మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను అమలు చేసిందని, మళ్లీ అధికారంలోకి వస్తామని నరసరావుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రకాష్‌నగర్‌లోని 60 అడుగుల రోడ్డులోని వైసిపి కార్యాలయంలో ఆదివారం పట్టణంలోని 9, 32, 33 వార్డులకు చెందిన 150 మంది టిడిపిని వీడి వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జగన్మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో చూసి ప్రజలు వైసిపిపై నమ్మకంతో టిడిపిని వీడుతున్నారన్నారు. సిద్ధం సభలను చూసి రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి ఒక్కరికీ అర్థమైందన్నారు.

చేరిక సమావేశంలో డాక్టర్ అమూల్య భావోద్వేగం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : గత ఎన్నికల్లో ఓడిపోయిన తన తండ్రికి రాజకీయాలొద్దని తాను చెప్పానని, అయినా ఆయన ప్రజలను విడువకుండా ఐదేళ్లపాటు ప్రజల తరుపునే పోరాడారని ఎన్‌డిఎ కూటమి తరుపున నరసరావుపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు కుమార్తె డాక్టర్ అమూల్య అన్నారు. తన గురించి, తన తమ్ముడు భవిష్యత్ గురించి పట్టించుకోకుండా ఆర్థికంగానూ నాన్న నష్టపోయారని భావోద్వేగానికి గురయ్యారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని రామిరెడ్డిపేట 22వ వార్డులో ఆమె ఆదివారం పర్యటించారు. వార్డులో 100 ముస్లిమ్ కుటుంబాలు టిడిపిలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న నేపథ్యంలో వార్డుకు చెందిన వైసిపి నాయకులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. అయినా మహిళలు పలువురు ఏకమై వచ్చి డాక్టర్ అమూల్య ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య మాట్లాడుతూ తన తండ్రిపై గెలవడానికి ఓట్లను కాకుండా అడ్డదారులను వైసిపి నాయకులు ఎంచుకోవడం బాధాకరమన్నారు. ఈ ఐదేళ్లపాటు జనం కోసం తన తండ్రి పడిన కష్టం ప్రజలందరికీ తెలుసని, ఆయన విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.

ప్రజాశక్తి 7

గుంటూరు జిల్లా

సోమవారం 29 ఏప్రిల్ 2024

చల్లని నీటి వెనుక వెచ్చటి కన్నీళ్లు!

- పేదోడి ఫ్రిజ్‌కు తగ్గిన గిరాకీ
- అంతంతమాత్రంగా మట్టికుండల తయారీ
- అగమ్యగోచరంగా శాలివాహనుల జీవితాలు

ప్రజాశక్తి - మంగళగిరి

వేసవి వచ్చిందంటే పేద, మధ్యతరగతి ప్రజలు దాహార్తిని తీర్చుకోవటానికి సరాసరి వెళ్ళేది చల్లటి నీటిని ఇచ్చే మట్టికుండ వద్దకే. అందుకే మట్టి కుండను పేదవాడి ఫ్రిజ్ అన్నారు. అయితే నేటి కంప్యూటర్ యుగంలో మట్టికుండకు గిరాకీ తగ్గి పోతోంది. దీంతో,ఈ వృత్తిపై ఆధారపడిన శాలివాహనుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో వేసవికాలంలో శాలివాహనుల మట్టి కుండలకు గిరాకీ ఉంటుంది. జనవరి నుంచి మే నెల వరకు శాలివాహన కుటుంబాలు కుండల తయారీలో నిమగ్నమవుతారు. మట్టి కుండలు, బిందెలు, పూల కుండీలు, చలివేంద్రం బానలు వంటి రకరకాల మట్టి వస్తువులు తయారు చేస్తుంటారు. అయితే మార్కెట్లోకి నేటి ఆధునిక యుగములో ప్లాస్టిక్, స్టీలు పాత్రలు విరివిగా రావడంతో మట్టి పాత్రల వాడకం తగ్గిపోయింది. ఏడాదిలో కనీసం వేసవికాలంలో మట్టి కుండలు, బిందెలు, కూజాలు, చలివేంద్రం బానలకు గిరాకీ ఉండేది. మార్కెట్లోకి ఫ్రిజ్ లు, చల్లటి నీటి వాటర్ క్యాన్లు రావడంతో వేసవికాలం నాలుగు నెలలు కూడా శాలివాహనుల వృత్తి అంతంత మాత్రంగానే ఉంటోంది. గ్రామాల్లో, పట్టణాల్లో వందలాది మంది ఈ వృత్తిపై ఆధారపడ్డారు. వృత్తిదారులు గణనీయంగా తగ్గడంతో ఇతర వృత్తులు, కూలి పనులకు వెళ్తున్నారు. దీంతో, ఈ వృత్తిపై ఆధారపడి జీవించేవారి కుటుంబాల సంఖ్యను వేళ్ళ మీద లెక్క వేయొచ్చు. ఈ వృత్తికి అంతంతమాత్రం ఆదరణ ఉండటానికి తోడు గ్రామాలు, పట్టణాల్లో వృత్తిదారులకు మట్టి దొరకక పోతుండటంతో నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుండలు తయారీ చేసే శాలివాహన వృత్తిదారులకు చెరువులలో మట్టి తవ్వికెళ్లే హక్కులు ప్రభుత్వం కల్పించడం ద్వారా తమకు కొంత మేలు జరుగుతుందని శాలివాహనులు అంటున్నారు.

మట్టి కుండల తయారీ శ్రమతో కూడిన పని కావడంతో 50 సంవత్సరాలు పైబడిన వృత్తిదారులకు ఒంట్లో జవసత్వాలు సన్నగిల్లి, అనారోగ్యాలకు గురవుతూ పనిచేయలేకపోతున్నారు. దీంతో ఈ వృత్తిపై ఆధారపడిన కుటుం బాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల మాదిరిగా 50 సంవత్సరాలు పైబడిన శాలివాహన వృత్తిదారులకు కూడా పింఛన్లు అంద జేయాలని, కుండలు కాల్చే బట్టీలకు ప్రభుత్వం స్థలము కేటాయించి, కుండలు కాల్చే సమయంలో వర్షానికి కుండలు దెబ్బతినకుండా బట్టీలపై షెడ్డ నిర్మాణం చేయాలని శాలివాహన వృత్తిదారులు కోరుతున్నారు.

ఉచితంగా ఈసీజీ,షుగర్ పరీక్షలు

ప్రజాశక్తి-తెనాలి

రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ డి.శారద

పట్టణానికి చెందిన శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచితంగా షుగర్ పరీక్షలు, ఇసిజి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శారద మాట్లాడుతూ ప్రతినెలా చివరి ఆది వారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. షుగర్ వ్యాధి రావడానికి గల కారణాలు, నియంత్రణ చర్యలు, వ్యాధి సోకిన వారు తీసు కోవాల్సిన జాగ్రత్తలను శిబిరం ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పావులూరి ట్రస్ట్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, పి.భానుమూర్తి, శ్రీశైల భక్త సేవా సమితి, శారద సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

కొల్లిపరలో వైసిపి రోడ్ షో

ప్రజాశక్తి - కొల్లిపర

పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని తెనాలి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి అన్నా బత్తుని శివకుమార్ అన్నారు ఆదివారం మండల కేంద్రమైన కొల్లిపరలో ఆయన రోడ్డు షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల పక్షపాతి అయిన వైఎస్ జగన్ మరొకసారి ముఖ్యమంత్రిగా చూడాలంటే వైసిపి అభ్యర్థులందరికీ ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎం.చిన్న వెంకటరెడ్డి, ఎంపిపి బి.పద్మావతి ఎంపిటిసి ఝాన్సీ, సర్పంచి పి.రాధిక పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పవర్ లిఫ్టింగ్ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-మంగళగిరి

గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరిలో జిల్లా సబ్ జూనియర్, జూనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ జరిగాయి. ఈ పోటీల్లో సబ్ జూనియర్ ఉమెన్ విభాగంలో ఈ ఎల్ విజయ శ్రీ, సబ్ జూనియర్ మెన్ విభాగంలో ఆర్ నితిన్, జూనియర్ ఉమెన్ వి భాగంలో ఎం శామాన్ ఖాన్ , ఎన్ జ్ఞాన దివ్య, జూనియర్ మెన్ విభాగంలో చంగిస్ ఖాన్, హెచ్.రమేష్ శర్మ, వై.హర్షవర్ధన్, వి.కౌశిక్, ఆర్.లలిత శశాంక్, పి.పృథ్వి కుమార్, దేవేందర్ రెడ్డి, ఎ.రామకృష్ణ, కె.శ్రీకాంత్, బి.విజయతేజ్, ఎంపికైనట్లుగా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.విజయభాస్కరరావు, ఎస్.కె సందాని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు మే 5వ తేదీన విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తా

ప్రజాశక్తి - పొన్నూరు

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం నాయకుడు సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నాగసూరి ప్రతాప్ గృహంలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్యుల సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను నిబద్ధతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించడం ద్వారా గౌరవాన్ని కాపాడుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ ,కుప్పం ప్రసాద్‌లను ఆర్యవైశ్యులు ఘనంగా సత్కరించారు.

అంబటి కుటుంబసభ్యుల విస్తృత ప్రచారం

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పొన్నూరు వైసిపి అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ, గుం టూరు వైసిపి పార్ల మెంటు అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యలకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని అంబటి కుటుంబ సభ్యులు కోరారు. పొన్నూరులోని 8,9 వార్డులో ఎన్ని కల ప్రచారం నిర్వ హించారు. ఇంటింటికి తిరిగి వైసిపి మేని ఫెస్టో అందజేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మూకిరి జాకప్, మహమూద్, మాము, నసిరుద్దీన్ (గౌస్) అనిల్ కుమార్, ఎద్దేటి సుబ్బయ్య పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన ఇస్లామిక్ ఫ్రంట్ అక్రమ్

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణానికి చెందిన వైసీపీ నేత, ఇస్లామిక్ ఫ్రంట్ కన్వీనర్ షేక్ అక్రమ్ 200 మంది అనుచరులతో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తాడేపల్లి పట్టణ 22వ వార్డు అధ్యక్షులు షేక్ బుడే ఆధ్వర్యంలో షేక్ ఖాజా, షేక్ బాషా, షేక్ ముక్తియార్ సహా 22 ముస్లిం మైనార్టీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఉండవల్లి నివాసంలో నారా లోకేష్ వీరందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. లోకేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి పేద ముస్లింలకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని, మైనార్టీ విద్యార్థుల కోసం కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చా క మైనారిటీలపై తప్పుడు కేసులు ఎత్తివేస్తామని భరోసా ఇచ్చారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి : నరేంద్ర

ప్రజాశక్తి - పొన్నూరు

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పొన్నూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ప్రెసిడెంట్ దుండి రాజేష్, జిల్లా బిజెపి ప్రెసిడెంట్ వనమా నరేంద్ర , ఆర్యవైశ్య నాయకులు శంకా బాలాజీ గుప్తా పాల్గొన్నారు

'జగన్ కు రాజకీయ సన్యాసం తప్పదు'

ప్రజాశక్తి-మంగళగిరి

ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు మోసం చేసిన జగన్ కు జరగబోయే ఎన్నికల్లో రాజ కీయ సన్యాసం తప్పదని ఎస్ డి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.గురునాథం హెచ్చరిం చారు. స్థానిక ఆర్ఆర్ టవర్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గురునాథం మాట్లాడుతూ ఈ ఎన్నికల కురుక్షేత్రంలో జగన్ ని ఓడించేందుకు తాను శిఖండిగా యుద్ధం చేస్తానని అన్నారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు నాగ మణి, టిడిపి సీనియర్ నాయకులు నరసింహచౌదరి, మన్నెం రమేష్, అనిత, విశ్వనాథం రాధిక పాల్గొన్నారు.

ఎఆర్ఎస్ అభ్యర్థి జెకెఆర్ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్రంలోని పేద ప్రజలందరూ ధనవంతులు కావాలని సంకల్పంతో ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ పని చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటే శ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఆదివారం మంగళగిరి నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఇం టింటా తిరుగుతూ రబ్బర్ స్టాంప్ కు ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలం దరికీ అమరావతి రాజధానిలో 1000 గజాల స్థలాలు ఇస్తామని జెకెఆర్ చెబుతున్నారు.

లింగాయపాలెంలో సుచరిత ప్రచారం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని లింగాయపాలెంలో తాడికొండ అసెంబ్లీ నియోజక వర్గ వైసిపి అభ్యర్థి మేకతోటి సుచరిత ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సుచరితకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఇంటిం టికీ వెళ్లి వైసిపికి ఓటు వేయాలని అభ్యర్థించారు. పొలం పనులకు వెళ్లి తిరిగి ట్రాక్టర్ లపై వస్తున్న మహిళా కూలీలకు చేతులు ఊపుతూ అభివాదం చేశారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కూడా తమ పార్టీని ఆదరించాలని సుచరిత విజ్ఞప్తి చేశారు.అనంతరం వడ్డమానులో ఎన్నికల ప్రచారం జరిపారు.

'పేదలందరికీ పక్కాగృహాలు కట్టిస్తా'

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం లో పక్కాగృహాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న పేదలందరికీ వాటిని కట్టిస్తానని మంగళగిరి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుత్తా నాగరాజు అన్నారు. మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉందని ప్రజలందరికీ సమృద్ధిగా నీరు అందించేందుకు, వ్యవసాయ పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటానని, మొదలైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. నమ్మకంతో తనకు ఓట్లు వేసి గెలిపించాలని నాగరాజు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

జెఎస్ఆర్‌కి సర్దార్ బిరుదు ప్రదానం

ప్రజాశక్తి - మంగళగిరి

కొత్తపల్లి శ్రీనివాసరావు మిత్ర బృందంతో జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జెఎస్ఆర్‌కు సర్దార్ బిరుదు ప్రదానం చేసి సన్మానించారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆదివారం ఆయన ఈ బిరుదును జెఎస్ఆర్ అందుకున్నారు. ఇటీవల కాలంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై ఆ పార్టీలో చేరిన ఆయన, జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శిగా పనిచేస్తూ చేనేత ఉద్యమాలలో పాల్గొన్నారు. చేనేత కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్నారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కాపుదళం కన్వీనర్ ఆర్. నరేంద్ర (బాబి), మంగళగిరి పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు జి.దుర్గారావు, ఆల్ ఇండియా కాపు సంఘం ఉపాధ్యక్షుడు వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

ప్రజాశక్తి-గుంటూరు :ఎపిఎస్ ఆర్టీసి గుంటూరు డిపో-2 మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకూ డయల్ యువర్ మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ యస్.కె.అబ్దుల్ సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున గుంటూరు-హైదరాబాద్, గుంటూరు- తెనాలి, గుంటూరు-విజయవాడ, గుంటూరు-విశాఖపట్నం రూట్ తిరుగుచున్న బస్‌ల గురించి, సిబ్బంది పనితీరు గురించి ప్రయాణీకులు, విద్యార్థులు 9959225421కి నంబర్ కు ఫోన్ చేసి తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

1న సోమేపల్లి వెంకట సుబ్బయ్య జయంతి

ప్రజాశక్తి-గుంటూరు :ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం పూర్వ అధ్యక్షులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య జయంతి సందర్భంగా మే 1న ఉదయం 10 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ 5వ లైనులోని అన్నమయ్య గ్రంధాలయ ప్రాంగణంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్.ఎం.సుబాని ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త తోటకూర వెంకటనారాయణ, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, వెంకటేశ్వర దేవస్థానం అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగా తెలుగు సాహితీ రంగంలో సోమేపల్లి చేసిన కషిని స్మరించుకోవటం జరుగుతుందన్నారు. కవిసమ్మేళనంలో నగరంలోని సాహితీ మిత్రులు, కవులు, కవయిత్రులు, రచయితలు పాల్గొనాలని ఒక కవితో.. రెండు మాటల్లో సోమేపల్లి వారిపై మీ హృదయ స్పందనను తెలియచేయాలని కోరారు.

రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్సపై అవగాహన సభ

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ సుబ్రహ్మణ్యం

సురక్షిత రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స అనేది ఆర్థోపెడిక్ రంగంలో ఒక విప్లవాత్మక మార్పు అని, కీళ్ల నొప్పుల బాధితులు త్వరగా కోలుకోవటానికి నొప్పులు లేకుండా ఉండటానికి తోడ్పడు తుందని రోబోటిక్ కీళ్ల మార్పిడి స్పెషలిస్ట్ డాక్టర్ వై.సుబ్ర హ్మణ్యం అన్నారు. ఆదివారం స్థానిక అరం డల్‌పేటలోని అవగాహన కార్యాల యంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన జరిగిన నిర్వహించిన ఆరోగ్య సభలో డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2021లో అమెరికాలో ప్రారంభించబడి, ప్రపంచంలో అత్యంత అధునాతన మోకాలి శస్త్ర చికిత్స సాంకేతికతలలో ఒకటి ముందంజలో ఉన్న ఈ రోబోటిక్ కీళ్ల మార్పిడిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 250కిపైగా ఆసుపత్రులు ఈరోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సను అందిస్తున్నాయన్నారు. రోబోటిక్ టెక్నాలజీని ఉపయోగించి సర్జన్‌లు మోకాళ్ల మార్పిడి విషయంలో నూటికి నూరుశాతం సక్సెస్ అవుతున్నారని, తరువాత పేషెంట్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయగలుగుతున్నారని అన్నారు. వీలైనంత తక్కువ సమయంలోనే పేషెంట్ సాధారణ జీవితంలో కొనసాగేలా ఈ ప్రక్రియ సహకరిస్తుందన్నారు. ఈ రోబోటిక్ సర్జరీ వల్ల ఖచ్చితంగా వేగంగా రికవరీ కావటం, తక్కువ కాలం ఆసుపత్రులలో ఉండటం, తర్వాత డాక్టర్లతో పనిలేకుండా ఉండటం, తక్కువ రక్తం, తక్కువ నొప్పితో సాధ్యం అవుతుందన్నారు. అనంతరం డాక్టర్ సుబ్రహ్మ ణ్యంను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్.రామచంద్రరావు, శివశంకరరావు ప్రసంగించారు.



విద్యార్థులను అభినందిస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

విద్యార్థులూ.. కలలు గొప్పగా కనండి..

ప్రజాశక్తి-గుంటూరు

మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సమావేశం స్థానిక రామన్నపేటలోని జన చైతన్య వేదిక సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించారు. ఉప్పల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గుంటూరుకు చెందిన వావిలాల గోపాలకృష్ణయ్య, కాసరనేని సదాశివరావు లాంటి వారి స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ప్రతి రోజు ఒక్క చిన్నదైనా సమాజ సేవ చేసేలా దిన చర్యగా ఉండాలన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితం పట్ల తాము కనే కలలు ఉన్నతంగా ఉండాలని, ఆ దిశగా పట్టుదల, కృషితో నిజాయితీగా ముందుకెళ్లాలని తెలియజేశారు. మానవత సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ తమ సంస్థ చేపడుతున్న పలు కార్యక్రమాలను తెలియజేస్తూ, సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కొరిటాల శేషగిరిరావు, ప్రముఖ మానసిక వికాస నిపుణులు డాక్టర్ నూతలపాటి అరవింద్, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ. నారాయణ రెడ్డి ప్రసంగించారు. యోగా ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న అన్నవరపు రాకేష్‌ను ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం మానవత సంస్థ, కొరిటాల ఇందిర శేషగిరిరావు చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 16మందికి రూ.51వేలు నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించి అభినందించారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, మానవత సెక్రెటరీ వర్రె సుబ్రమణ్యం, ట్రెజరర్ టీవీ సాయిరాం పాల్గొన్నారు.

శకుంతల జనరల్, లివర్ కేర్ ఆసుపత్రిలో అరుదైన చికిత్స

చికిత్స వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ పి.ఎన్ దత్తు, డాక్టర్ ఐ. శ్రీనివాస్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :హైదరాబాద్, విజయవాడ, గుంటూరు వంటి మహనగరాలలో నిర్వహించే అరుదైన శస్త్ర చికిత్సను నరసరావుపేట పట్టణంలోని తమ హాస్పిటల్‌లో విజయవంతంగా నిర్వహిం చడం తమకు గర్వంగా ఉందని శకుం తల జన రల్ మరియు లివర్ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఐలా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా హాస్పిటల్‌లో మీడియాతో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల తమ హాస్పిటల్ లో ఎండోస్కోపి చికిత్స వివరాలు వెల్లడిం చారు. పాక్రియాస్ క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న 60 ఏళ్ల మహిళ ప్రాణాపాయ స్థితిలో చికిత్స కొరకు తమను సంప్రదించగా పరీక్షలు అనంతరం పసరు నాళం ముసుకు పోయి పాక్రియాస్ క్యాన్సర్ కారణంగా కామెర్లు సోకినట్లు గుర్తించడం జరిగింద న్నారు. ఎండో స్కోపి (ఈ.ఆర్.సి.పి) ప్రక్రియ ద్వారా బాధితు రాలిని ప్రాణా పాయం నుండి కాపాడా మని చెప్పారు. చికిత్సకు సహకరించిన సీనియర్ వైద్యులు పట్టణ మొట్టమొదటి శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ పి.నరేంద్ర నాధ్ దత్తు, డాక్టర్ అనీల్ మరియు సిబ్బందికి డాక్టర్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల మూడు సంవత్సరాల చిన్నారి బటన్ బ్యాటరీ మింగి స్వల్ప అస్వస్థతకు గురైన చిన్నారికి ఎండోస్కోపి ద్వారా చికిత్స అందించామన్నారు. ఇటువంటి కేసులలో చికిత్స కొరకు దూరప్రాంత వెళ్లే క్రమంలో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. పల్నాడు ప్రాంత అన్ని వర్గాల ప్రజలకు అందు బాటు ధరలలో చికిత్స అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతా లలో ఉచిత వైద్య శిబిరాలు ఆరోగ్య అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నా మన్నారు.

నెహ్రూ నికేతన్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల స్నాతకోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

కాన్వకేషన్‌లో విద్యార్థులతో డాక్టర్ రాంచంద్, మురళీకాంత్

మార్కులే ప్రామాణికం కాకుండా విద్యార్థులు విభిన్న ప్రతిభావంతులు గా ఎదగాలని ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రాంచంద్ అన్నారు. స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీ కాంత్ దాసరి అధ్యక్షతన జరిగిన స్నాతకోత్సవం లో డాక్టర్ రామ్ చంద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా వారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్స హించాలన్నారు. మురళీ కాంత్ దాసరి మాట్లాడుతూ బట్టీ విధానంతో కాకుండా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా నెహ్రూ నికేతన్‌లో బోధనా పద్ధతులున్నాయని చెప్పారు. ప్రీ ప్రైమరీ దశలో వారి మానసిక వికాసానికి అనుగుణంగా బోధన జరుగుతుందన్నారు. పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ మాట్లాడుతూ చిన్నారులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పోటీ ప్రపంచానికి దీటుగా విభిన్న ప్రతిభావంతులుగా ఎదిగేందుకు విద్యాసంస్థ మార్గదర్శిగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక అలంకరణలో పట్టభద్రుల స్థాయిలో కనిపించడం ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమలో ఇండియా వేదిక అభ్యర్థులు ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమలో ప్రచారంలో పాల్గొన్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, నళినీకాంత్ తదితరులు

ఇండియా వేదిక బలపరిచిన గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ రాచకొండ జాన్‌బాబు ఆదివారం స్థానిక అశోక్ నగర్, లక్ష్మీపురం, బృందావన్‌గార్డెన్స్, కృష్ణా నగర్‌లో ప్రచారం నిర్వహించారు.పార్లమెంట్‌కు కంకి కొడవలి, పశ్చిమ నియోజకవర్గానికి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జంగాల అజయ్‌కుమార్, డాక్టర్ జాన్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు, సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సిపిఎం నగర కార్యదర్శి కె. నళినీకాంత్, సిపిఐ నాయకులు మేడా హనుమంతరావు, ఆకిటి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే బీసీలకు గుర్తింపు : మంత్రి విడదల రజని

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

మంత్రి రజని కి జ్ఞాపికను అందజేస్తున్న నాయకులు

రాష్ట్రంలో బిసి లకి వైసీపీ హయంలోనే బి.సి. లకి గుర్తింపు వచ్చిందని మంత్రి విడదల రజని తెలిపారు. గుంటూరు అరండల్ పేటలోని ఓ హోటల్‌లో ఆదివారం బొందిలీల ఆత్మయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ బొందిలి కులస్తులు సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని తెలిపారు. వీరందరి అభిబవృద్ధే లక్ష్యంగా అప్పట్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఇప్పుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేశారని చెప్పారు. బొందిలీల కోసం ఏకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను, సభ్యులను నియమించినట్లు పేర్కొన్నారు. బీసీ కార్పొరేషన్ల ఏర్పాటులో బొందిలీల కోసం ఏకంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేశామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల రాజకీయ ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు, వారి ఆర్థిక ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్, కాంట్రాక్ట్ పనుల్లో కూడా 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసిన గొప్ప ప్రభుత్వం తమదని వెల్లడించారు. బీసీ ఉప ప్రణాళికను అమలు చేశామని చెప్పారు. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటుచేశామని తెలిపారు. కుల సర్వేను చేపట్టామని వెల్లడించారు. తనను గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎవరి వ్యాపారాలు వారు స్వేచ్ఛగా చేసుకోవచ్చున్నారు. చిలకలూరిపేటలో వ్యాపారులంతా ఆనందంగా ఐదేళ్లు వారి వ్యాపారాలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొందిలి పరివార్ గుంటూరు కమిటీ ఏకగ్రీవంగా వచ్చే ఎన్నికల్లో మంత్రి విడదల రజినికి మద్దతుగా నిలవాలని తీర్మానించారు. బొందిలి పరివార్ గుంటూరు ఐక్యవేదిక నాయకులు, సంఘ పెద్దలు రాజు బాన్ సింగ్, సుజాన్ సింగ్, కే భూపాల్ సింగ్, బి.శ్రీనివాస్ సింగ్, హనుమాన్ సింగ్ తదితరులు రజినికి మద్దతు ప్రకటించారు.